
# నవభూమి



తెలంగాణ

అనుబంధం

20 మార్చి ,2025 గురువారం పేజిలు:5

www.epaper.navabhoomi.in


# హైదరాబాద్‌కు మహార్దశ!

## ■ కొత్తగా 31 ఫ్లై ఓవర్లు, 17 అండర్ పాస్‌లు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ట్రాఫిక్ రద్దీ కారణంగా నగరవాసులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సిటీలో మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ క్రమబద్దీకరణలో భాగంగా ప్రణాళిక తీసుకొచ్చింది. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో ఈ ప్రణాళికకు సంబంధించిన వివరాలను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నగరంలో 31 ఫ్లైఓవర్లు.. ఈ ప్రాజెక్టులో భాగంగా కొత్తగా 31 ఫ్లై ఓవర్లు నిర్మించనున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి వెల్లడించారు. అంతేకాక 17 అండర్ పాస్ లు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. వీటితోపాటు నగరంలోని 10 రహదారులను విస్తరించి ట్రాఫిక్ క్రమబద్దీకరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రూ.7 వేల 032 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించబోతున్నామని ఈ మేరకు అసెంబ్లీ సభా వేదికగా బడ్జెట్ స్పీచ్ లో వివరించారు. వీటికి తోడు మరో 150 కోట్ల రూపాయలతో హైదరాబాద్ సిటీ సుందరీకరణ పనులు కూడా ప్రారంభించినట్లు వెల్లడించారు. హైదరాబాద్ సిటీ భవిష్యత్ అవసరాలు, రాబోయే రోజుల్లో పెరగనున్న బైక్స్, కార్లు, ఇతర వాహనాల రద్దీకి అనుగుణంగా రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక డిప్యూటీ



సీఎం భట్టి విక్రమార్క 2025-26 వార్షిక బడ్జెట్ ను ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. 3,04,965 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించారు. కాగా, ఈ బడ్జెట్ లో భట్టి రెవెన్యూ వ్యయం - రూ.2,26,982 కోట్లుగా పేర్కొన్నారు. మూలధన వ్యయం- రూ.36,504 కోట్లు గా పేర్కొన్నారు. బడ్జెట్ లో కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుత ధరల ప్రకారం జీఎస్ పీ రూ.16,12,579 కోట్లుగా పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే వృద్ధిరేటు 10.1 శాతం నమోదు అయినట్లు వెల్లడించారు. ఇక.. ఈ బడ్జెట్ లో మహిళలు - రైతుల కోసం కీలక ప్రతిపాదనలు.. కేటాయింపులు చేసారు.

# పసిపిల్లల విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాల పట్టివేత

- ■ వివిధ రాష్ట్రాల్లో పిల్లల విక్రయాలు
- ■ 25 మంది పసి పిల్లలను విక్రయించిన ముఠా
- ■ 16 మందిని రెస్క్యూ చేసి, 9 మంది ఆచూకీకై ఆరా..
- ■ తాజాగా 27 మంది అరెస్ట్
- ■ రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడి



హైదరాబాద్-నవభూమిబ్యూరో

పసిపిల్లలను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర విక్రయ ముఠాలకు చెందిన భారీ నెట్‌వర్క్‌ను రాచకొండ పోలీసులు ఛేదించి 16 మందిని రెస్క్యూ చేయగా.. మరో 9 మంది ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు పసిపిల్లలను విక్రయిస్తున్న ముఠాను గత నెలలో మల్కాజిగిరి ఎస్ఓటీ, చైతన్యపురి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఆ ముఠాలోని నిందితులను విచారించగా.. ఐదు మాడ్యూల్స్ సమాచారం లభించిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు. బుధవారం ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

హైదరాబాద్‌కు చెందిన కోల కృష్ణవేణి, దీప్తి ముఠా గజరాత్‌కు చెందిన వందనతో కలిసి పసిపిల్లలను విక్రయిస్తున్నట్లు గుర్తించి గత నెలలో అరెస్ట్ చేసి నలుగురు పసిపిల్లలను రెస్క్యూ చేసి, ఆ పసిపిల్లలను కొనుగోలు చేసిన వారిని సైతం అరెస్ట్ చేశామన్నారు. ఈ ముఠాలోని ముగ్గురు ప్రధాన నిందితులను విచారించగా.. వారు నిర్వహించిన వేర్వేరు నెట్ వర్క్‌లకు సంబంధించిన సమాచారం లభించిందని సీపీ వివరించారు. దాని ఆధారంగా పసిపిల్లల నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, వెస్ట్‌బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరించిన ఈ నెట్‌వర్క్‌పై ఆరా తీయగా.. తాజాగా 10 మందిని రెస్క్యూ చేశామన్నారు.

# 6 గ్యారెంటీలు గోవిందా.. గోవిందా..

## ■ కాంగ్రెస్ బడ్జెట్‌పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్,నవభూమి ప్రతినిధి, మార్చి19:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. శాసనసభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ రోజు రాష్ట్రంలోని పేదలు, రైతులు, ఆడబిడ్డలు అందరూ కూడా ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే భట్టి విక్రమార్క సుదీర్ఘ ఉపన్యాసం విన్న తర్వాత మాకు అర్థమైందంటే ఆరు గ్యారెంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. ఆరు గ్యారెంటీలకు తిలోదకాలు వేశారు, పాతరేశారని స్పష్టంగా అర్థమైంది. ఇది కాంగ్రెస్‌కు రెండో బడ్జెట్. ఈ బడ్జెట్‌ను చూసిన తర్వాత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ. 2500 నూరు రోజుల్లో ఇస్తామని ఓట్లు వేయించుకుని గెలిచి.. ఇప్పుడు మమ్మల్ని మోసం చేస్తున్నారని మహిళలు మండిపడుతున్నారు. మహిళలు నిరాశలో ఉన్నారు. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి పెద్ద మనషులు మోసం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ బడ్జెట్‌లో 420 హామీలు గురించి కూడా ప్రస్తావించలేదు. ఆరు గ్యారెంటీలు, నూరు రోజులు అని సొల్లు పురాణం చెప్పి అఫిడవిట్లు రాసి.. ఇవి భగవద్గీతతో సమానం అని అబద్దాలతో ఓట్లు వేయించుకుని వాటికి ఇవాళ పాతరేశారు. ఒక్క హామీ కూడా అమలు కాలేదు. తులం బంగారం దిక్కు లేదు.. మహాలక్ష్మికి దిక్కు లేదు. పెన్షన్లకు పాతరేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నేతన్నలకు పెద్దపీట వేస్తూ రూ. 1200 కోట్ల బడ్జెట్ పెడితే.. ఇవాళ రూ. 370 కోట్లకే పరిమితమైపోయింది. ఆటో డ్రైవర్లు 100 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. వారికి చెప్పిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి అతిగతి లేదు. వారి గురించి ఒక్క మాట లేదు. స్విగ్గీ, జొమాటో, ఇతర యాప్స్ ద్వారా ఫుడ్ డెలివరీ చేసే బాయ్స్‌కు గిగ్ వర్కర్స్ బోర్డు పెడుతామని చెప్పి మోసం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేసి 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. వారికి ఇంకా ఎక్కువ మేలు, న్యాయం చేస్తామన్నారు. వారి గురించి ఒక్క మాట కూడా బడ్జెట్‌లో చెప్పలేదు. పీఆర్సీ, డీఏల గురించి ప్రస్తావించలేదు. ఆడబిడ్డలకు తీరని తీవ్రమైన అన్యాయం జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.బలహీన వర్గాల సోదరులకు ద్రోహం చేశారు. యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు. అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ దళితులకు వెన్నుపోటు పొడిచారు. కనీసం మాట కూడా ప్రస్తావించలేదు. దళిత, గిరిజన సోదరులను మోసం చేశారు. అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ నరికిండు. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్‌కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ నరికిండు. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్‌కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం





**చెగుంట మార్చ్ 20 నవభూమి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు లిరేవంత్ రెడ్డి అసెంబ్లీలో సామాజిక ఉద్యోగా స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ను అసెంబ్లీలో ఆమోదంలి తెలిపిన నేపథ్యంలో లిదుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లి లిచేగుంట గాంధీ చౌరస్తాలి వద్ద లిరాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి,%జూఎెఎె% మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకంలి చేయడం జరిగింది ఈ సందర్భంగా చెగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మహేష్ మొహమిల్ ట్రెజారర్ బాల్ రెడ్డి దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు కనకయ్య మాజీ ఫ్యాక్స్ చైర్మన్ రెడ్డిపల్లి వెంగళరావు ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ అసెంబ్లీ యువజన కార్యదర్శి సాయి కుమార్ గౌడ్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ సీనియర్ గ్రామ అయిత పరంజ్యోతి వెంగల్ రావు , జూకంటి రాజా గౌడ్ జగన్ గౌడ్ మహేశ్రాజు శ్రీనివాస్,కుర్మా లక్ష్మీ హర్గ్రాఇస్మ%ష్ట్ర% అద్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏఎల్‌పి మైన్‌లో జనరల్ మజ్దూర్ కార్మికుడికి గాయాలు





**రామగిరి మార్చి 19 నవభూమి:** మంగళవారం రోజున ఏ ఎల్ పి మైన్ లో రిలే బి సెకండ్ షిఫ్ట్ సుమారు 8 గంటల సమయంలో బండి సురేష్ జనరల్ మజ్దూర్ కార్మికుడికి 91 లెవెల్ లో పైప్ లైన్ కదుతుండగా 4 ఇంచ్ పైప్ భుజం పైన పడి చెయ్యి విరగడం జరిగింది. వెంటనే ఏరియా హాస్పిటల్ తరలించగా అక్కడ నుండి కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ కు తరలించారు. కార్మికుడికి చెయ్యికి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడం జరిగిందన్నారు. 91 లెవెల్ 4 ఇంచ్ పైప్ లైన్ కదుతున్న వర్క్ ప్రదేశంలో 6 గురు కార్మికులతో బ్యాచ్ పెట్టడం జరిగినది. ఇందులో సురేష్ జనరల్ మజ్దూర్ మిగతా కార్మికులు కొత్తవారు కావడం, అక్కడ మల్టీ జాబ్ వర్కర్ కానీ సపోర్ట్ మెంట్ కానీ కనీసం సీనియర్ కార్మికులు కూడా లేరని అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. ఏ ఎల్ పి లో డెసిగ్నేషన్ పర్సన్స్ ని సర్ఫేస్ లో పైరవీలతో పెడుతూ ఏమీ తెలియని కార్మికులకు పని అప్పజెప్పి ఆసుపత్రి పాలు చేస్తున్నారు అన్నారు. ఇకపై కార్మిక ప్రాణాలతో చెలగాటం ఆడితే ఊరుకోమని యాజమాన్యం, హెచ్ ఎం ఎస్ బ్రాంచ్ కమిటీ మరియు హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రియాజ్ అహ్మద్ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

## ■ యశస్విని రెడ్డికి ఝాన్సీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



**రాయపర్తి మార్చి 19( నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే అత్యంత శాస్త్రీయంగా పారదర్శకంగా కుల గణన చేసి విద్య, ఉద్యోగం రాజకీయాలలో 42% బీసీ రిజర్వేషన్లు కు చట్టబద్ధత కల్పించి,మరియు దశాబ్దాలుగా కొనసాగిన ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎంఎల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలభిషేకం చేసి,రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి,మరియు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపి బాణా సంచా కాల్చి,మిఠాయి లు పంచుకొని స%శీ%బారాలు చేసుకున్న కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మాట్లాడుతు ఎన్నో ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చిందని, విద్య ఉద్యోగం రాజకీయాలలో గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు బిల్లులను రాష్టంలో అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని వర్గాలుగా అభివృద్ధి చెందుతుందని, రానున్న రోజుల్లో మిగిలిన అన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలోతొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ పీఎం కృష్ణమాచార్యులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్మండల ఏస్సీ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సమయ్య,వల్లాపు కుమార్ రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ ఊళ్లేంగల యాదగిరి,ఊళ్లేంగల నర్సయ్య, కందికట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం మంత్రికి వినతి



**రామగిరి మార్చి 19 నవభూమి:** కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200 యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. మరియు సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు గారు సానుకూలంగా స్పందిస్తూ అర్జీ-3 జనరల్ మేనేజర్ గారితో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి ని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య, ఓర్రే సదయ్య, బనుక అంజయ్య, మేకల ఓదెలు, శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య, కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా పరీక్షలు రాయాలి

## ■ పదవ తరగతి విద్యార్థులకు తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ సూచన



**జన్నారం, నవభూమి:-** ప్రియమైన పదవ తరగతి విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు...! మీరు జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు తీసుకునే ఘట్టానికి చేరుకున్న ఈ సమయంలో మీకు నా శుభాకాంక్షలు. పరీక్షలు మీ భవిష్యత్తును తీర్చిదిద్దే మెట్టుపడిగానే కాదు, మీ కలలకు బాటలు వేసే ముందడుగు. పరీక్షలంటే భయం కాదు అవి మీ శ్రమను, పట్టుదలను పరీక్షించడానికి ఒక అవకాశమే! ఇప్పుడు మీరు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ముందుకు సాగాలి. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, పట్టుదలతో మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. అని పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఈనెల 21వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. ప్రతిరోజూ చదువుకోడానికి ఒక సమయ పట్టిక తయారు చేసుకోవాలి. ముఖ్యమైన పాఠాలకు ఎక్కువ సమయం కేటాయించాలి. ప్రతి 45 నిమిషాలకు 5-10 నిమిషాల విరామం తీసుకుని మానసిక ఉల్లాసం పొందాలి. సెల్ఫోన్, టీవీ, సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలి. సిలబస్ పై పూర్తీ అవగాహన కలిగి ఉండాలి మొత్తం సిలబస్ ను పూర్తిగా చదివి, ముఖ్యమైన అంశాలను గుర్తించాలి. గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను పరిశీలించి తరచుగా వచ్చే ప్రశ్నలను అంచనా వేసుకోవాలి, బలహీనమైన అంశాలపై మరింతగా దృష్టిపెట్టాలి. సమయానికి నిద్రపోవాలి (రోజుకు 6-8 గంటలు). పోషకాహారం తీసుకోవాలి ప్రోటీన్లు, విటమిన్లు, పండ్లు, కూరగాయలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఉదయాన్నే యోగ, ప్రాణాయామం, వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ముఖ్యమైన అంశాలపై స్వంతంగా చిన్న నోట్స్ తయారు చేసుకోవాలి ఇప్పటికే నేర్చుకున్న విషయాలను మాత్రమే పునరావృతం చేయాలి. పరీక్షా హాల్లో అనుసరించాల్సిన నియమాలు పాటించాలి ప్రశాంతంగా ఉండాలి పరీక్షా కేంద్రానికి ముందుగా చేరుకోవాలి. ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదవాలి: ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో ముందే నిర్ణయించుకోవాలి. సులభమైన ప్రశ్నలకు ముందు సమాధానం రాయాలి హడావుడి చేయకుండా, ప్రశాంతంగా రాయడం వల్ల తప్పులు తగ్గుతాయి. చేతిరాత శుభ్రంగా, స్పష్టంగా ఉండాలి. మూల్యాంకన చేసే వారు స్పష్టంగా చదవగలిగేలా రాయాలి. ప్రదర్శన మెరుగ్గా ఉండాలి. ముఖ్యమైన విషయాలను హైలైట్ చేయాలి. పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి. హడావుడిగా సమాధానం రాయకండి. కాపీచేయడం వంటి తప్పులకు పాల్పడకండి ఫలితాల గురించి ముందే ఆందోళన చెందవద్దు.

## చదువుతోపాటు సంస్కారాన్ని కూడా పెంపొందించుకోవాలి: చేగుంట మండల విద్యాధికారి నీరజ

చెగుంట మార్చ్ 20 నవభూమి- చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ, హర్యాని డాన్స్, మ్యాథ్స్, సైన్ సర్కిల్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని పెంపొందించు కోవాలని, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని, చదువులో మంచిగా రాణించినప్పుడే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు వస్తాయని, చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రఘుపతి, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రాధా, రమా, రమాదేవి, చల్లా లక్ష్మణ్,భవాని, మనోహర్ రావు,రేఖ, వెంకటేష్, శారదా, సురేందర్ సరస్వతి, ఉమా, శ్రీవాణి, ఉమామహేశ్వరి సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసంలో 52 వేలు నగదు పోగొట్టుకున్న వ్యక్తి




రామకృష్ణాపూర్-నవభూమి- సైబర్ మోసం లో బాధితుడు 52 వేలు నగదు అపహరణకు గురైన సంఘటన పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం బాధితుడు రైల్వే టికెట్ క్యాన్సిల్ చేసుకోవడం కోసం గూగుల్ లో వెతకగా రైల్వే కస్టమర్ నెంబర్ అనుకోని కాల్ చేసాడు.సైబర్ నేరస్తులు టికెట్ క్యాన్సిల్ చేయడంలో సహాయం చేస్తామని వాట్సాప్ లింక్ పంపి లింక్ ద్వారా తన అకౌంట్ నుండి 52 వేలు ట్రాన్స్ఫర్ అయ్యాయని, మోసపోయానని తెలుసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటర్నెట్లో,వెబ్సైట్ లో లింక్స్ వెతికేటప్పుడు సరైనదా,నకిలీ దా చెక్ చేసుకోవాలని పట్టణ ఎస్ఐ సుచించారు.

## విద్యకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో 15% హామీకి ఆమడదూరంలో కేటాయింపులు:టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య



వీపనగండ్ల మార్చి 20 నవభూమి- విద్యాశాఖకు గత ఏడాది కంటే 0.20% తగ్గిన కేటాయింపులు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15% హామీకి ఆమడదూరంలో కేటాయింపు. విద్యకు 15% నిధులు కేటాయించాలి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య మాట్లాడుతూ,,,ఈ సంవత్సరం రూ 304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది రూ 23108 కోట్లు (7.57%).గత సంవత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ 21292 కోట్లు (7.77%) అంకెల్లో రూ 1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గిగించారని అన్నారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతుందని అన్నారు. గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే. ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షలు. వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు మరియు బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు.విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15% నిధులు కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేశారు.

# అర కొరా నిధుల కేటాయింపులతో విద్యను మెరుగు పరచలేము: టిపిటిఎఫ్

మహబూబాబాద్ టౌన్ మార్చి 19, నవభూమి: తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి తగినంత నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు కుంచించుకుపోతున్నాయని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) నేతలు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్లో విద్యకు సరిపడా నిధులు కేటాయించలేదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి గురువారం ఆందోళన వ్యక్తం చేశారు.

**నిధుల కొరతపై అసంతృప్తి:**
తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక ప్రకారం, రాష్ట్రం వసతుల కల్పనలో దేశంలో 32వ స్థానంలో, నాణ్యమైన విద్య, బడుల నిర్వహణలో 27వ స్థానంలో ఉందని నేతలు తెలిపారు. అయితే, విద్యారంగాన్ని మెరుగుపరిచేలా తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని టిపిటిఎఫ్ ఆరోపించింది.

**బడ్జెట్లో పెరుగుదల స్వల్పమే:**
గత ఏడాది విద్యకు ?21,292 కోట్లు కేటాయించగా, ఈసారి 0.26 శాతం మాత్రమే పెంచి ?23,108 కోట్లుగా కేటాయించారని వివరించారు. ఇది మొత్తం బడ్జెట్ ?3,04,965 కోట్లల్లో 7.57 శాతమేనని, ప్రభుత్వ విద్యా



సంస్థల అభివృద్ధికి ఈ మొత్తం సరిపోదని నేతలు పేర్కొన్నారు.

**ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు ప్రాధాన్యతలేమి:**
డిప్యూటీ సీఎం తన ప్రసంగంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్పై మాత్రమే ప్రస్తావించారని, కానీ రాష్ట్రంలోని 18,259 ప్రాథమిక పాఠశాలలు, 4,843 ఉన్నత పాఠశాలల పరిస్థితిని పట్టించుకోలేదని నేతలు దుయ్యబట్టారు. 662 గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు లేవని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నప్పటికీ, వాటి నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించలేదని, విద్యారంగ అభివృద్ధికి ఈ బడ్జెట్లో ప్రాధాన్యత కొరవడిందని బలాష్టి రమేష్,విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

**విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గింది:**
విద్యారంగ అభివృద్ధికి తగినంత నిధులు లేకపోవడం వల్ల పాఠశాలలు మూసివేయాల్సి వస్తోందని, ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# స్ఫూర్తి సొసైటీ, నెబ్రాస్కా తెలుగు సమితి సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ







మహబూబాబాద్ టౌన్ మార్చి 19, నవభూమి: స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (అమెరికా) ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ లోని జెడ్పిహెచ్ఎస్ ఈదుల పూసపల్లి పాఠశాల, కెజిబివి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. మొత్తం 89 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, షార్పనర్స్, స్కేల్స్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఈదుల పూసపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వీరయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, ట్రై-బెల్టులు అందజేస్తోందని తెలిపారు. ఇప్పుడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేయడం ద్వారా వారికి నూతనోత్సాహాన్ని కలిగించిందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సంస్థ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని, ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వారి ఉన్నతికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, కెజిబివి హెచ్ఎం భవాని, ఉపాధ్యాయులు గొర్రె శ్రీనివాస్, బి. కోటయ్య, ఎస్. రాంమోహన్, సూర్య ప్రకాష్,స్వప్న, కవిత, చాంప్లా నాయక్, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యారంగానికి 7.57 శాతం నిధులు కేటాయించడం అన్యాయం

**■ పిడిఎస్యు కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ప రాజేష్**

గుండాల మార్చి 19 నవభూమి: విద్యారంగానికి 7.57 శాతం నిధులు కేటాయించడం అన్యాయం అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ప రాజేష్ ఆరోపించారు. విద్య రంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ గుండాల లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందరబంగా ఈర్ప రాజేష్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర కోతలను మిగిల్చారని ఆరోపించారు. ఈ కేటాయింపులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని మండిపడ్డారు. సంక్షోభంలో ఉన్న విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి అభివృద్ధి చేయాలంటే కనీసం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులను విద్యా రంగానికి కేటాయించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించేలా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. గురుకుల ఉపాధ్యాయ అర్హత సాధించి, గురుకుల బోర్డు అవకతవకల వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయించేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, కొత్తగూడెం కేంద్రంగా ఒక మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనీ, లేనిపక్షంలో విద్యార్థి నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజిత్, అఖిల్, ప్రణయ్, సురేష్, కుమార్, వెంకటేష్, నరేష్, కుమార్ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

## దోమ మండల ఎంపీడీవో గ్యామ





**పరిగి,మార్చి 19 (నవభూమి)** దోమ మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ఎంపీడీఓ ఆధ్వర్యంలో వారంతాపూ సమీక్షా సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశమునందు ఉపాధి హామీ పథకములో భాగంగా వివిధ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి పై సమీక్షా చేయుచు కూలీలకు 100రోజులు పనులు కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీఓ సమీక్షా చేయుచు మరియు స్వచ్ఛ భరత్ మిషన్ క్రింద వ్యక్తి గత మరుగుదొడ్ల మంజూరు ఐన లబ్దిదారులతో అట్టి మరుగు దొడ్ల నిర్మాణాలు పూర్తి చేయించి వాటి చలింపులు చేసే విధంగా తగు చెర్యలు చేపట్టాలని తెలిపారు. ఎండాకాలము లో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయగలరని పంచాయతీ కార్యదర్శులు లకు మరియు ఉపాధి హామీ సిబందికి ఆదేశాలు జరిచేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి మార్చి 19 నవభూమి:** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 174 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 46 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 25 మంది ఉద్యోగులు హాజరై, 22 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతిరావు, బి.శ్రీనివాస్, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, క్వార్టర్ల విభాగం సిబ్బందిమహేందర్,సదయ్య పాల్గొన్నారు

# గోవింద రాజులు జాతర ప్రారంభం

**గుండాల మార్చి 19 నవభూమి:** ఆదివాసీ సమాజంలో ఇలవేల్పు జాతరలు అత్యంత ప్రధానమైనవి. ప్రతి ఏడాది మాఘ పున్నమి తరువాత జాతరలను ఎవరి గొట్టు ఇంటి పేరు వారు వారి యొక్క వేల్పుల పండుగలను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. ఆదివాసీ సమాజంలో గొట్లు వ్యవస్థ అతి ప్రాచీనమైనది. సనప, మాడే వారి ఇలావేల్పు గోవింద రాజులు జాతర గుండాల మండలం శెట్టుపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సనప, మాడే వంశీయులు వచ్చి మూడు రోజులు భక్తి శ్రద్ధలతో దేవుని కొలుస్తారు. జాతర నిర్వహిస్తారు. ఈ జాతరలో వడ్డేలు తలపతులు పూజారులుగా ఉండి జాతర మొత్తం నిర్వహిస్తారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిది ప్రతి

# నిరుపేద లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## ■ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట మార్చి 19(నవభూమి)-** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని గ్రామీణ ప్రాంత ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని లబ్ధి పొందాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని వెల్ చాల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాల పాటు పనిచేసిన ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ సైతం రోగులకు వర్తించకుండా కేసీఆర్ని ఆరోపించారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో ముందు చూపుతో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెడితే గ్రామీణ నిరుపేద ప్రజలు కార్పొరేట్ వైద్యం చేయించుకొని ఎంతోమంది ప్రాణాలు కాపాడుకున్న వారు ఉన్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల పెంచుతూ నిరుపేదలు రోగాల బారిన పడి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో కార్పొరేట్ హాస్పిటల్ లో అప్పులు చేయకుండా ఉచితంగా వైద్యం అందించే ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించాలని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ డిసిసి కార్యదర్శిఎన్కతల వెంకటేశం పిఏసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ కే సారం చంద్రయ్య ప్రవీణ్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిగి సురేందర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అస్లం ప్రవీణ్ గౌడ్ గ్రామ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న మాజీ సర్పంచుల హౌస్ అరెస్టులు

## సర్పంచుల సంఘం నేత రాజి రెడ్డి

**పరిగి,మార్చి 19 (నవభూమి)** అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నందున మాజీ సర్పంచుల హౌస్ అరెస్టులు కొనసాగుతుండడం వల్ల మాజీ సర్పంచులు అసహనానికి గురవుతున్నారు. పెండింగ్ బిల్లుల కోసం రాష్ట్ర సర్పంచుల ఐకాస పిలుపు మేరకు చలో అసెంబ్లీ వెళ్లాల్సిన మాజీ సర్పంచులు వెళ్లకుండా పోలీసులు సర్పంచులు నిద్ర లేవకముందే వారి ఇళ్ల ముందు దర్శనం ఇస్తున్నారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాలు ఉన్నాయి. ఎక్కడ నిరసనలు ధర్నాల్లో పాల్గొన రాదని ఊరు విడిచి వెళ్ళారాదని పోలీసులు సర్పంచులకు చెపుతున్నారు.

**పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పెట్టిన మాజీ సర్పంచులకు ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని సర్పంచుల సంగం నేత కె రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వేల కోట్ల రూపాయల గుత్తే దార్ల బిల్లులు చెల్లెస్తున్న ప్రభుత్వం చిన్న పాటి బకాయి లు ఉన్న సర్పంచులకు



పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు. గుత్తెదార్లు ఒక్కరు వేల వందల కోట్ల రూపాయల బిల్లులకు ఏమైనా కమిషన్ తీస్కొని ఇస్తే వేల మంది మాజీ సర్పంచులకు రావలిసిన బిల్లులకు కూడా సర్పంచుల నుండి కూడా ఎవరైనా ముందుకు వచ్చి పర్శంటెజీ లు వసులు చేసి బిల్స్ ఇప్పించాలని సంగం నేతలను రాజిరెడ్డి కోరారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

## ■ సేవా అధ్యక్షురాలు

**రామగిరి మార్చి 19 నవభూమి:** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు అన్నారు. బుధవారం లద్నాపూర్ గ్రామంలోని సేవా భవన్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను



మెరుగుపరుచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యదర్శి మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, శిక్షకురాలు స్వప్న, అభ్యర్థులు పాల్గొన్నారు

# 26న మధ్యాహ్న భోజన కార్మికుల చలో అసెంబ్లీ

## ■ ఏఐటియుసి ఆధ్వర్యంలో
## ■ జయప్రదం కోసం నిమ్మటూరి పిలుపు

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 19 :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 26 చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నేత నిమ్మటి రామకృష్ణ తెలిపారు. ఏఐటీయూసీ నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు హాజరు కావాలన్నారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయం సిబ్బందికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల మంది కార్మికులు అతి తక్కువ వేతనంతో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వారి సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించట్లేదన్నారు. ఇప్పటికైనా మధ్యాహ్నం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా పదివేలు వేతనాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను తరగతులకు సంబంధం లేకుండా ప్రతి పిల్లవాడికి 25 రూపాయలకు పెంచాలన్నారు. అలాగే రాగిజావ కాసినందుకు ప్రతి పిల్లవానికి రెండు రూపాయలు గ్యాస్ బిల్లు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి ఎగ్ బిల్లులను ఈ నెలాఖరు వరకు వంట ఏజెన్సీ ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఉంటా వెంకమ్మ, ఎస్కే రహిమని, సత్యవతి, చంటమ్మ, కారం నాగలక్ష్మి, బొమ్మల సుజాత, జక్కంపూడి వెంకటలక్ష్మి, పంతంగిసుశీల, శ్యామల, నాగేశ్వరమ్మ, కోటమ్మ, సత్యవతి, కృష్ణవేణి, కనకదుర్గ, కార్యదర్శి తెలగారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 23న టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

## విధిగా హాజరై ప్రజాస్వామ్యబద్ధంగా నాయకులని ఎన్నుకోండి -డాక్టర్ సముద్రాల విజయ సారథి



**రామగిరి మార్చి 19 నవభూమి:** మార్చి 23వ తేదీ ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణ గిరి దేవాలయ ఆవరణలో జరగబోయే తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టి.బి.ఎస్.ఎస్.ఎస్) రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవుల ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ ఆదేశానుసారం ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో విధిగా జిల్లాలోని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సభ్యులందరూ పాల్గొని ప్రజాస్వామ్యబద్ధంగా సంఘ నాయకులను ఎన్నుకోవాలి సిందిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సంఘం రాష్ట్ర కోశాధికారి గా కొనసాగుతున్న డాక్టర్ సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు.

# బొద్దుల అభినయ్ పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర వస్తువుల పంపిణీ

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో

## మనం చేసే సహాయం పేదవారికి ఆకలి తీర్చడమే ధ్యేయంగా పని చేయాలి

## మేకల మారుతి యాదవ్




**రామగిరి మార్చి 19 నవభూమి:** సెంటినరీ కాలనీలోని సాయి శ్రీ మెడికల్ షాప్ బొద్దుల వెంకటరమణ రజిత గార్ల కుమారుడు అభినయ్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని పన్నూరు గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ మిత్రుడు ఎంపటి శేషి కుమార్ ద్వారా సింగరేణి యువ బలగం టీం కి కుటుంబ పరిస్థితి చెప్పగానే స్పందించి సహాయం చేసిన బొద్దుల అభినయ్ కి కృతజ్ఞతలు. మనం చేసే సహాయం పేదవారికి ఆకలి తీర్చడమే ధ్యేయంగా పనిచేయాలనే సంకల్పం తో కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు గండి శ్రీనివాస్, సతీష్, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**రామగిరి మార్చి 19 నవభూమి:** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా నివాస గృహాల పరిసరాల్లో చెత్తను శుభ్రపరచడం, తడి చెత్త, పొడి చెత్త తీసుకుపోవడానికి వాహనాలను ఏర్పాటు చేయడం, తగిన ప్రచారం చేయడం, ఓసీపీ-1లో షవల్స్ లోడ్ తీసుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, షావల్స్ లోని ఏ.సి.లు మరమ్మతు చేయించడం, విడిభాగాలు అందుబాటులో ఉండే విధంగా చూడడం. ఓసిపి-1, ఓసిపి-2 వర్క్ షాప్ లలో రేకులు, పైపులు మరమ్మతులు చేయించడం. ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగికి సన్మానం చేయడానికి ఖర్చు 3,500 రూపాయల నుండి 6,000 రూపాయలకు పెంచడం, చనిపోయిన ఉద్యోగి దహన సంస్కారాల ఖర్చు 5000 రూపాయల నుండి 15,000 రూపాయలకు పెంచడం, సెంటినరీ కాలనీలోని టి2 క్వార్టర్స్ ముందుగల మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ కూడలి వరకు షాప్స్ కట్టించడం, క్యాంటీన్ కూరగాయల యూనిట్ రేట్ ను 20 రూపాయల నుండి 50 రూపాయలకు పెంచడం, అడ్రియాల లాంగ్ వాల్ గని ఉద్యోగులకు చైర్ లిఫ్ట్ ఆగినప్పుడు, మైన్ క్రూసర్ ఏర్పాటు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ ఉద్యోగులకు వెయ్యి నూతన లాకర్లు ఏర్పాటు చేయడం, జి.యం.కార్యాలయంలోని ఉద్యోగుల మూత్రశాలలకు అవిరామంగా నీటిని




సరఫరా చేయడం, 2 వీలర్, 4 వీలర్ పార్కింగ్ షెడ్లలో ఫ్లోరింగ్ చేయించడం, త్రాగు నీటి కోసం నూతన వాటర్ కూలర్ ఏర్పాటు చేయడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు ఎ.రామారావు, సాయికృష్ణ, గడ్డం తిరుపతి, ఎస్వోటుజియంలు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు మతీన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జర్నలిస్టుల కల సాకారమైంది

- చాలా సంతోషంగా ఉంది
- క్లబ్ నూతన భవనాన్ని ప్రారంబించిన
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు







**మెదక్ ప్రతినిధి నవభూమి :** ఎన్నో యేండ్లుగా ఎదురుచూస్తున్న మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల కళ సాకారమైందని మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనం ను ప్రారంభించడం సంతోషకరమని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్టేడియం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్,కార్యదర్శి ప్రసాద్ లతో పాటు సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్ లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు శాలువా కప్పి, మెమోంటో తో ఘనంగాసత్కరించారు.అంతకు ముందు క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల తో పాటు సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ కల ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం సంతోషమన్నారు. జర్నలిస్టుల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కామాటి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా చారి, కోశాధికారి సంగమేశ్వర్,క్లబ్ భాద్యులు శంకర్ దాయల్ చారి,శ్రీధర్,చంద్రశేఖర్ రావు,అశోక్,శరత్, వికాస, శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు,గోపాల్ గౌడ్,రామకృష్ణ గౌడ్,రాజగౌడ్,సందీప్, సురేందర్ రెడ్డి ,సిద్దేశం,రహమత్,రియాజ్,శేఖర్,రామకృష్ణ, కార్తిక్,లక్ష్మీ నారాయణ, మల్లికార్జున్,సుభాష్,అంజనేయులు,గట్టయ్య తో పాటు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

- ధనం కాదు గుణం ముఖ్యం
- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి

**రామగిరి మార్చి 19 నవభూమి:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో బుధవారం అర్జీ-3, ఏపిఏ ఏరియాలోని అడ్రియాల గనిలో మల్టీ జాబ్ వర్కర్ గా పనిచేస్తున్న తాడబోయిన కుమారస్వామి శ్యామల గార్ల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ధనం కన్న గుణం ముఖ్యమని, సహాయం పొందినప్పుడు వారు ఇచ్చే ఆశీర్వచనాలే మనలని కాపాడుతాయని, లయన్స్ క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై కుమార స్వామి శ్యామల దంపతులు గతంలో వారి కూతురి పుట్టిన రోజున సహాయం చేయడం జరిగింది. బుధవారం మళ్ళీ వారి పెళ్లి రోజున కూడా నిరుపేద కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఈ దంపతులను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ముందుకు రావాలని కోరుతూ అలాగే దంపతులకు మనస్ఫూర్తిగా లయన్స్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు మరియు ఎప్పటికప్పుడు దాతలను సంప్రదించి ప్రతి చిన్న అవకాశాన్ని వదులుకోకుండా వారిచే ఎక్కువమంది పేదవారికి సహాయం చేయాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ




ఉప సర్పంచ్ వేము కనకయ్య, గొట్టముక్కుల మల్లేష్, కొట్టే స్వామి పాల్గొన్నారు